# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 08 ఫిబ్రవరి 2023


## ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన జెసి



ఎర్రగుంట్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

ఎర్రగుంట్ల మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాల భవనాల సముదాయాలను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిప్పలూరు గ్రామంలో నిర్మించిన సచివాలయ విలేజ్ క్లినిక్, ప్రభుత్వ గోడౌన్, డిజిటల్ లైబ్రరీ, మహిళ డైరీలు చాలా బాగున్నా యని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ శాఖ సలహాదారులు అంబటి కృష్ణారెడ్డి మాట్లా డుతూ నూతనంగా నిర్మించిన ప్రభుత్వ సముదాయాలను రాష్ట్ర సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అందుకే అధికారులు వచ్చి పరిశీలించి వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ ఇ శ్రీనివాసులు రెడ్డి, జమ్మలమడుగు ఆర్డిఓ శ్రీనివాసులు, ఈ.ఈ. శ్యాంసుందర్, తాసిల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, డి విజయ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధికి కృషి చేయండి

### కేంద్ర టెక్స్‌టైల్ సెక్రటరీ రచ్‌నాషాను కోరిన ఎంపి, ఎమ్మెల్యే



రాయచోటి టౌన్, ఫిబ్రవరి07 ప్రభాతవార్త

రాయచోటిలో అర్బన్ హాట్ షాపింగ్ కాంప్లెక్స్ తరహా నిర్మాణాలు చేపట్టి పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర టెక్స్ టైల్ సెక్రటరీ రచ్ నాషాను ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు మంగళవారం కలసి అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. రాయచోటి జిల్లా కేంద్రం అయినందున నేషనల్ హైవే పైన 13 ఎకరాల భూమిని శిల్పారామంనకు స్వాదీన పరచడం జరిగిందని, ఈ ప్రాంతంలో చేతి వృత్తుల వారు, చేనేతల వారు అధికంగా ఉన్నారని వారు పూర్తి వివరాలను వెల్లడించామని వీరందరిని దృష్టిలో ఉంచుకుని అర్బన్ హాట్, షాపింగ్ కాంప్లెక్స్ తరహా నిర్మాణాలు చేపట్టి చేతి వృత్తుల వారికి ఉపాధి, చేనేతలకు కూడా అండగా ఉండి ప్రోత్సహించే అవకాశం ఉంటుందని, ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరారు. శిల్పారామంకు స్థల సేకరణ పూర్తి అయినందున పనులు ప్రారంభించడానికి అనుమతులు ఇచ్చేందుకు వారు సుముఖత వ్యక్తం చేసినట్లుగా ఎంపి, ఎమ్మెల్యే తెలిపారు.

# ఈ విద్యా సంవత్సరం పదిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### విద్యాశాఖ అధికారుల సమీక్షలో కలెక్టర్ విజయ్ రామరాజు



కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో జిల్లా 100శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. సంబందిత అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ విసి హాలులో, విద్యాప్రమానాల పెంపు, మనబడి "నాడు నేడు" ఫేస్-2 పనుల పురోగతిపై విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా లతో కలిసి.. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఈ విద్యా సంవత్సరం.. పదవ తరగతి పరీక్షలపై.. ప్రత్యేక దృష్టి సారించి.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మంచి ఫలితాలు తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. పదవ తరగతి సిలబస్ త్వరితగతిన పూర్తి చేసి.. రివిజన్ కూడా చేపట్టేలా విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అదనపు క్లాసులను కూడా తీసుకోవాలన్నారు. విద్యాప్రమానాల పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 100% ఉత్తీర్ణతతో.. రాష్ట్రంలోనే వైఎస్ఆర్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య స్థితి, ఎత్తు, బరువు ప్రమాణాలను.. ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతే కాకుండా పిల్లలచే పాఠాలు, పద్యాలు, సెమినార్స్, గ్రూప్ డిస్కషన్స్ నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారిలో.. భయం, బిడియం దూరం అవ్వడంతో పాటు.. మానసిక వికాసం, సామాజిక స్పృహ పెంపొందుతాయన్నారు. ఈ విషయంలో అవసరమైతే.. ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇప్పించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం.. పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి.. విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా పిల్లల్లో పౌష్టికాహార లోపాలు కనిపించకుండా విద్యాశాఖ అధికారులు... వైద్యాధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రెండవ దశ నాడు నేడు పనులు నాణ్యతలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలు వుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా మండల స్థాయిలో మండల విద్యాశాఖ అధికారి, ఇంజనీరింగ్ అధికారి ఎప్పటికప్పుడు ప్రతి పనిని తనిఖీ చేస్తూ నివేదికలందించాలని తెలిపారు. ఇప్పటికే అన్ని పాఠశాలలను నాలుగు కేతగిరీలకు చెందిన సచివాలయ సిబ్బంది పర్యవేక్షించడం జరుగుతోందన్నారు. మొదటి దశ "నాడు-నేడు" అభివృద్ధి పనుల ప్రభావంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని.. రెండవ దశ నాడు-నేడు పనుల నిర్వహణలో వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా విద్యా శాఖ అధికారి చెప్పలి దేవరాజు, సమగ్ర శిక్ష పిడి అంబవరం ప్రభాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. శ్రీనివాసుల రెడ్డి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ కరుణాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, మండల ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, సమగ్ర శిక్ష కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబందించి భూసేకరణ వేగవంతం చేయండి

### -సంబందిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్



రాయచోటి.ఫిబ్రవరి07 ప్రభాతవార్త

ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన మంగంపేట బైరీస్ ప్రాజెక్టుకు సంబందించి భూసేకరణ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచలోనే ప్రఖాతిగాంచిన మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబందించి భూసేకరణ వేగవంతం పురోగతి పై ఏపిఎండిసి మరియు రాజంపేట సబ్‌కలెక్టర్, సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబందించి ఆర్ అండ్ ఆర్‌కు ఎన్ని కోట్లు ఖర్చు చేశారు. ఇప్పటి వరకు నష్ట పరిహారం ఎంత ఇచ్చారు. ఎంత అవర్డు పాస్ చేశారు. ఇంకా ఎంత అవార్డు చేయాల్సి ఉంది. వంటి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకుని ఆర్ అండ్ ఆర్ ప్రపోజెల్ త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కడ ఏమి ఉందో గూగుల్ మ్యాప్‌లో పెట్టి పంపించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ క్లెయిమ్స్ త్వరగా క్లియర్ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భూసేకరణ సంబంధించి వారంలోగా నిధులు జమ చేయాలని ఏపిఎండిసి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, ఏపిఎండిసి అధికారులు, ఓబులవారిపల్లి తహశీల్దార్ పీరుమున్నీ, తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివద్దే సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పీలేరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్తః

పేదల అభివద్ది సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 5 వ సచివాలయం పరిధిలో స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు, పారదర్శకంగా అందుతున్నాయని ప్రతి ఇంటా సంతోషంగా ఉన్నారని అన్నారు. అభివద్ది చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నవరత్నాలు వందశాతం అమలుచేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచిలు హబీబ్‌బాషా, జగన్‌మోహన్‌రెడ్డి, జడ్పీ కోఆప్షన్ షఫీ, వైస్‌ఎంపీపీలు ఎన్‌వీ చలపతి, హరిత, ఎంపీటీసీ జోహార్, నాయకులు కాలనీ చిన్న, నాగరాజ నాయక్, కళావతి, హుమయూన్, మునీర్, అబీద్, ఉదయ్, ఆనంద్, చక్రధర్, శ్రీనాధరెడ్డి జయపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు, యాడ్స్ ప్రమోషన్‌తో భారీ ఆదాయం పొందండి

- మొబైల్ మెసేజ్ పంపి మాయమాటలతో సైబర్ నేరగాళ్ల వల
- మెసేజ్ లింక్‌లు క్లిక్ చేస్తే ఖాతాలో డబ్బులు మాయం
- సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి
- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



కడప క్రైం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

ఇంటి వద్ద ఉంటూ ఉద్యోగాలు చేస్తూ రోజుకు రూ.వేలల్లో సంపాదించండి అంటూ వచ్చే మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు అమాయకులైన వారిని మాయ మాటలతో మభ్యపెడుతూ మెసేజ్ లింక్‌తో ఉన్న నకిలీ వెబ్ సైట్‌ల పేరు చెబుతూ యూ ట్యూబ్‌లో యాడ్స్ ప్రమోషన్ చేస్తే భారీగా కమీషన్ ఇస్తామని ఆశ చూపి మోసాలకు తెగబడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎస్పీ తెలి పారు. ఇందుకు కొంత పెట్టుబడి పెట్టాలంటూ మాయ మాటలతో ఆశ చూపి ఇన్‌కం ట్యాక్స్, ప్రాసెసింగ్ ఛార్జీల పేరిట రూ.లక్షలకు లక్షలు కొల్లగొడుతున్నారని ఎస్పీ వివరించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దన్నారు. సైబర్ నేరాళ్లు ఇటీవల కాలంలో చేస్తున్న మోసాల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. (మిగతా IIవ పేజీలో)

## ప్రతి పేద కుటుంబానికి జగనన్న సంక్షేమ పథకాలు

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష



కడప, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమంలో ప్రతి గడపకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. మంగళవారం స్థానిక 47/2 డివిజన్ కార్పొరేటర్ మరియు రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ పాకా సురేష్ ఆధ్వర్యంలో అక్కాయపల్లి సచివాలయం-4 పరిధిలోని అక్కాయపల్లి లోని పలు వీధులు, ప్రాంతాలలో గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తొలుత నబీకోట చౌడమ్మ గుడి వద్ద నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రారంభించారు. అలాగే 47/2 డివిజన్ పరిధిలోని కార్పొరేటర్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ పాకా సురేష్‌ను గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమం ఘనంగా నిర్వహించినందులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ మరియు రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ పాకా సురేష్, మార్కెట్ యార్డు కమిటీ వైస్ ఛైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, డైరెక్టర్ బంగారు నాగయ్య, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, నిరంజన్ రెడ్డి, బాలస్వామిరెడ్డి, రెడ్డి ప్రసాద్, యువ నాయకులు ఉమైర్, వైకాపా నాయకులు అప్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, మరియలు, ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంక్షోభం దిశగా ఆంధ్రప్రదేశ్

### -మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి.ఫిబ్రవరి07 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతోందని మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. రాయచోటి పట్టణం 14వ వార్డులో మంగళవారం రాష్ట్రానికి ఇదేమి కర్మ రచ్చబండ, కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో నిర ్వ హించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసి సబ్ ప్లాన్ నిధులను నవరత్నాల పేరిట దారి మళ్లించడంతో వెనుకబడిన కులాలకు వర్గాలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్ర మాలు నిలిచి పోయయన్నారు. కనీసం రోడ్ల మరమ్మత్తు కూ డా లేక అన్ని రంగాలకు కష్టాలు పెరిగాయన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో అప్పులు పాలయిందన్నారు. మరో 10 సంవత్స రాలు గడిచినా కోలుకోలేని పరిస్థితిఏర్పడిందన్నారు. ఈ ప్రభుత్వంలో పేదల ఆకటి తీర్చే అన్నక్యాంటీన్‌లు రద్దు చేశారు. అనుభవానికి వీలుకాని ఇళ్ల స్థలాలు పంపిణీ, మట్టి, ఇసుక దోపిడీలు, భూ దందాలు పెరిగిపోయాయి అన్నారు. ప్రజల్లోకి వెళితే వైసిపి ప్రభుత్వం తీవ్ర విముఖత వ్యక్తం చేస్తున్నారని ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ది చెప్పే సమయం దగ్గరపడిందన్నారు. ఎక్కడ చూసినా మురికి కాలవలలో నీరు బయటకు వచ్చి దుర్వాసన, దోమలు విపరీతంగా పెరి గి ప్రజలు అనారోగాల పాలవుతున్నారన్నారు. తాము ఇం టింటికి వెళ్లి ప్రజల స్థితిగతులను అడిగి తెలుసుకున్నట్లు ఆయన చెప్పారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించి ప్రజల కష్టాలు తీరతాయని ఆ యన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, పట్టణ అద్యక్షులు బోనమల ఖాదర్‌వలి, రూర ల్ అద్యక్షులు

## సంక్షేమం, అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



నందలూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

నందలూరు మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు సచివాలయ-1 పరిధిలోని వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు పోతుందని, రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేయలేనటువంటి సంక్షేమ పథకాలు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని, మేనిఫెస్టోలో ఇచ్చిన వాటికన్న ఎన్నో కొత్త కొత్త పథకాలను అమలు చేస్తూ రాష్ట్రం అభివృద్ధి దిశగా తీసుకెళుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయి సర ్పంచ్ జంబు సూర్యనారాయణ, జడ్‌పిటిసి సభ్యురాలు గడికోట ఉషాసుబ్బారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు కలిముల్లాఖాన్, అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్‌అమీర్, ఎంపిటిసిలు, తహశీల్దారు ఉదయ్‌శంకర్‌రాజు, ఎంపిడిఓ సౌభాగ్యమ్మ, ఎపిఎం వసుంధర, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు, డ్వాక్రా సంఘాల మహిళలు, వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు

### - పంట భూములకు నష్టం వాటిల్లితే ఎవరు బాధ్యత




సిద్దవటం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న విషయమై సంబంధిత అధికారులకు తెలియజేసినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వ భవనాలను నిర్మిస్తున్నట్లయితే ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకొని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో ప్రభుత్వ భూమిలో ఎవరైనా వ్యక్తులు ప్రవేశించిన, ఎటువంటి పనులు చేపట్టినా చట్ట రీత్యా శిక్షార్హులని సిద్దవటం తహసీల్దారు వారు హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కానీ నిర్మాణ పనులు చేపట్టి వారికి అటువంటివి ఏమీ కనపడకుండా నిర్మాణ పనులు చేపట్టడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామ రెవెన్యూ పొలంలో సర్వే 592.1లో 20 ఎకరాల 84 సెంట్లు వంక పోరంబోకు భూమి ఉంది. సదరు భూమి భాకరాపేట గ్రామానికి ఆనుకొని ఉంది. భాకరాపేట సిద్దవటం ప్రధాన రహదారికి అనుకొని ఉందది. ఇందులో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండానే సదరు వంక పరంబోకు ఆనుకొని పనులు జరుగుతున్నాయి. భవిష్యత్తులో వరదలు వచ్చి వంకను ఆనుకొని ఉన్న రైతుల పంట భూములు కోతకు గురై నష్టం వాటిల్లితే ఎవరు బాధ్యత వహిస్తారని రైతులు పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటే తప్ప ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతుంది.

## పిల్లలకు నాణ్యమైన భోజనం అందించకపోతే కఠిన చర్యలు

### -ఫుడ్ కమీషనర్ ఛైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి



సంబేపల్లి.ఫిబ్రవరి07 ప్రభాతవార్త

మండల పరిధిలోని పాఠశాలలో అంగన్‌వాడీ సెంటర్‌లలో పిల్లలు అందించే మద్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలను పాటించాలని రాష్ట్ర ఫుడ్ కమీషనర్ ఛైర్మన్ సిహెచ్ విజయప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన దుద్యాల జంగంపల్లి ఉన్నత పాఠశాల బైనేని హరిజనవాడకు చెందిన మినీ అంగన్‌వాడీ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఉన్నత పాఠశాల అంగన్‌వాడీ సెంటర్‌లో ఉన్న పిల్లల వడ్డించే బోజనాన్ని పరిశీలించారు. ఆయన పిల్లలతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థులు యొక్క సమ్యలు పై ఆయన ఆరా తీశారు. అక్కడ ఉన్న వంట సామాగ్రిని నీటిలో ఉన్న బియ్యాన్ని ఆయన పరిశీలించారు. పిల్లలకు, గర్భవతులుకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పిల్లల యొక్క పెరుగుదలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్, సంబేపల్లి తహశీల్దార్ మహేశ్వరిబాయ్, రాయచోటి ఫుడ్ ఇన్స్పెక్టర్ కృపావతి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించండి..ప్రాణాలు కాపాడుకోండి..

- జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ప్రారంభం
- హెల్మెట్ లేని కేసులు 230, సీట్ బెల్ట్ ధరించని వారిపై 8 కేసులు
- ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

కడప క్రైం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణాలను సురక్షితంగా ఉంచుకోవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టామని ఎస్పీ తెలిపారు. మంగళవారం పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌పై పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలు తదితర అంశాలతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లు, జీపులు నడిపే వారు సీటు బెల్టు తప్పని సరిగా ధరించాలని తెలిపారు. వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఓవర్ లోడింగ్‌తో వెళ్లే ఆటోలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నిబందనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన వారిపై మొత్తం కేసు లు 230 నమోదు చేశారు. ఇందులో ప్రధానంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 222 కేసులు, సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు, జీపులు, ఇతర వాహనాల చోదకులు 8 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

## లాభాల బాటలో ఏపీఎండీసీ సంస్థ

### - 10 నెలల్లో సంస్థకు రూ.వెయ్యి కోట్లు ఆదాయం - సంబరాల్లో మునిగిన సంస్థ యాజమాన్యం



ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

ఈ ఏడాది 2022-23 నాటికి 10 నెలల్లో ఏపీ ఎండీసీ సంస్థ బెరైటీస్‌ను వెలికి తీయడంలో మంగంపేట కార్మికులు కీలక పాత్ర పోషించి సండే, మండే తేడా లేకుండా ఓటీ పద్ధతిలో కార్మికులు విధులు చేపట్టి 10 నెలల్లో 75వేల లక్షల మిలియన్ మెట్రిక్ టన్నులు వెలికితీయడం జరిగినట్లు అధికారుల ద్వారా తెలుస్తోంది. ఈ మేరకు సంస్థకు 10 నెలల్లో రూ.వెయ్యి కోట్లు ఆదాయం వచ్చినట్లు అటు ప్రభుత్వం, ఇటు ఏపీఎండీసీ సంస్థ అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆనందంలో మునిగి పోయారని చెప్పవచ్చు. మంత్రి గనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు ఏపీఎండీసీ ఎండీ వెంకటరెడ్డి సారథ్యంలో కార్మికులను పరుగులెత్తించి పగల, రాత్రి సోమ, ఆది వారాలు తేడా లేకుండా ఓవర్ టైం ద్వారా ఖనిజ ఉత్పత్తి పనులు చేపట్టడంలో సఫలీకృతులైనట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఇలాగే ఖనిజం ఉత్పత్తిని వేగవంతం చేస్తే గత 5, 6 సంవత్సరాల్లో బెరైటీస్ గని ఖాళీ కావాల్సి వస్తుందని విశ్లేషకులు, జియాలజిస్టు అధికారుల ద్వారా తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రభుత్వానికి ఆదాయ మార్గాలు మంగంపేట గని అని పలువురు అంటున్నారు. గని ఖాళీ అయితే వందలాది కుటుంబ కార్మికులు సంస్థను నమ్ముకొని జీవనం సాగిస్తున్న యజమానులు రోడ్డున పడే పరిస్థితి ఉందని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా న్యాయవిజ్ఞాన సదస్సులు



కడప లీగల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

అజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం మరియాపురం మరియు వివేకానంద డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎస్.కవిత పాల్గొని మరియాపురం నందు గల మల్టీ పర్పస్ సోషల్ సొసైటీ ఆఫ్ కడప వారు యువతకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల కార్యక్రంలో ప్రసంగించారు. అనంతరం వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయ సహాయం, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూ ఢిల్లీ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విధి విధానాలు ఆమె వివరించారు. హ్యూమన్ రైట్స్, పీసీ అండ్ పీఎన్‌డీటీటీ యాక్ట్, లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం, వివాహ వయసుపై అవగాహన కల్పించారు. జువైనల్ జస్టిస్ యాక్ట్, ప్రామిసరీ నోటు కేసులు, టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 181, 14567పై అవగాహన కల్పించారు. టెలిలాపై అవగాహన కలిగించారు. టెలిలలా యాప్ ద్వారా కేసులు రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. రక్షణ సలహా వ్యవస్థను గురించి వివరించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించాలన్నారు. పై రెండు కార్యక్రమాల్లో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సుభాష్, బిషప్ గాలి బాలి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ వెంకట సుబ్బయ్య, కారల్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, వివేకానందరెడ్డి కళాశాల కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపల్, లెక్చరర్లు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## న్యాయం కోసం ఐకమత్యంగా పోరాటం

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



వ్యాపారం అంతంత మాత్రంగానే ఉన్న సమయంలో కరోనా రావడంతో ఫ్లెక్సీ వ్యాపారం కుదేలైంది. మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు రెండు జీవోల కారణంగా ఫ్లెక్సీ కార్మికులు రోడ్డు మీద పడే పరిస్థితి దాపురించిందని ఏపీ ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.మదన్‌మోహన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎం.రవికుమార్, రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్ చెన్నకృష్ణారెడ్డిలు అన్నారు. జీవోను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఫ్లెక్సీ వ్యాపారస్థులు, కార్మికులు ఐకమత్యంగా కలిసి పోరాడతామని హెచ్చరించారు. మంగళవారం కడప బ్రాహ్మణ వీధిలోని అసోసియేషన్ కార్యాలయంలో పాత్రి కేయులతో వారు మాట్లాడారు. జీవోలు 65, 75 కారణంగా రాష్ట్ర బ్యాప్తంగా 10 లక్షల మంది ఫ్లెక్సీ కార్మికులు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. కడప జిల్లా ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మదన్‌మోహన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీగా రవికుమార్, ట్రెజరరీగా సురేష్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా రాజు, సలహాదారులుగా శీను, ఉపాధ్యక్షులుగా మహ్మద్, మల్లికార్జున, ఖాదర్‌బాషా, జాయింట్ సెక్రటరీగా రమణారెడ్డి, నాగరాజు, సత్యం, రత్నంను ఎన్నుకున్నారు.

## రమాబాయి అంబేద్కర్‌కు ఘన నివాళి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



జై భీమ్ మాల మహాసేన ప్రధాన కార్యదర్శి చైతల్య మార్కెట్ యార్డు డైరెక్టర్ పల్లెకొండు సంపత్‌ల ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా రమాబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా పల్లెకొండు సంతప్‌కుమార్ మాట్లాడుతూ డా.అంబేద్కర్ ఉన్నత చదువులు చదువుకోవడం లోనూ, రాజ్యాంగ రచన సమయంలోనూ రమాబాయి ప్రోత్స హించి సహకారం అందించినట్లు తెలిపారు. తినడానికి తిండి లేక అనారోగ్యంతో బాధపడుతున్నా కూడా ఆమె కట్టెలను అమ్మి అంబేద్కర్ చదువులకు చేయూత అందించి తోడుగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో విద్యా ర్థులు, మహిళలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత కోసం పాటుపడతాం

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



నిరుద్యోగుల సమస్యల కోసం పాటు పడతామని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రనాథ్‌రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం వైవీయూలో ఆయన పర్యటించి విశ్వవిద్యాలయ కులపతి ప్రొ.వై. పి.వెంకట సుబ్బయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. వై.వి.యులోని ప్రతి విభాగం గౌరవ డాక్టరేట్, ప్రొఫెసర్‌లను గ్రాడ్యుయేట్‌లను కలిశారు. యువకుల నుంచి వచ్చిన ఫిర్యాదులను, వినతులను స్వీకరించారు. సమస్యలు పరిష్కారానికి పాటుపడతానన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి విద్యకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నిమ్మకాయల వెంకటరామిరెడ్డి, ప్రసాద్, పీరా, తేజ, వైసీపీ విద్యార్థి నాయకులు డి.సురేంద్ర, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగం

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలం మాచనూరు గ్రామంలో పంట కోత ప్రయోగం బుడ్డశనగ పంట మీద చేయడం జరిగింది. మంగళవారం ఏవో బ్లెస్సీ పంట కోత ప్రయోగాలపై పలు సూచనలు, సలహాలు చేశారు. రైతు గజ్జల రామచెన్నారెడ్డి పొలంలో 5కు5 మీటర్లలో 0.850 గ్రాములు దిగుబడి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవో గంగాప్రసాద్, ఎంపీఈవో ప్రత్యూష, ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

## ఆశ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



జిల్లాలో ప్రతి గ్రామంలో గర్భిణీ స్త్రీలు, నవజాత శిశువులు, పిల్లల ఆరో గ్యం, వివిధ రకాల సర్వేలు చేస్తూ అరకొర వేతనాలతో పనులు చేస్తున్న ఆశా కార్యకర్తలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు వేతనం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు పెండ్లిమర్రి మండలంలోని నంది మండలం, పెండ్లిమర్రి పీహెచ్‌సీల ఆశా కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాల దగ్గర ఏఎన్ఎంలు చేయాల్సిన ఆన్‌లైన్ యాప్‌ల పనులు, చేయించరాదన్నారు. పని ఒత్తిడి తగ్గించాలన్నారు. త్వరలో ఆశాల సమస్యలపై జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ఏఐటీయసీ, ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దర్నా నిర్వహించ నున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు హారిక, శ్రీదేవి, చంద్రావతి, పార్వతి, నాగరత్న, మల్లేశ్వరి, అనురాధ పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి రైతు ఆత్మహత్యా యత్నం

దువ్వూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చింతకుంట గ్రామ పొలానికి చెందిన టి.నాగిరెడ్డి అనే రైతు తన భూమి విషయంపై రెవెన్యూ అధికారులు సక్రమంగా స్పందించలేదనే ఉద్దేశంతో మంగళవారం తహసీల్దారు కార్యాలయం చాంబర్‌లోనే పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నంకు పాల్పడిన ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. చాపాడు మండలం మురాయిపల్లె గ్రామానికి చెందిన నాగిరెడ్డికి దువ్వూరు మండలం చింతకుంట గ్రామ పొలంలో రామచంద్రారెడ్డి అతని బంధువులకు సంబంధించిన భూములు ఉన్నాయి ఈ భూములపై తిప్పలూరు నాగిరెడ్డి కుటుం బాన్ని రెవెన్యూ అధికారులు మానసికంగా ఇబ్బంది పెడుతున్నారనే ఉద్దేశంతో పురుగుల మందు సేవించాడు. తహసీల్దారు రమాకుమారి మాట్లాడుతూ ఈ భూముల విషయంలో రామచంద్రారెడ్డి ఆర్డీవో కోర్టుకు వెళ్లాడని అక్కడ ఉత్త ర్వులు జారీ చేశారని ఆ మేరకు ముటేషన్‌కు దరఖాస్తు చేశారని అది పరిశీలనలో ఉందన్నారు. తమను బెదిరించేందుకు, విధులకు ఆటంకం కలిగించేందుకే నాగిరెడ్డి పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నం చేశాడన్నారు. అతన్ని వెంటనే 108 వాహనంలో ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘ టనపై తహసీల్దారు ఫిర్యాదు మేరకు నాగిరెడ్డి మరో నలుగురిపై కేసు నమోదు చేశామని ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు.

## రక్తహీనతను నివారించాలి

దువ్వూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



గ్రామాల్లో పనిచేసే వైద్య సిబ్బంది గర్భవతులు, యుక్త వయసు ఉన్న వారిలో రక్తహీనత నివారణకు వైద్య పరంగా చర్యలు తీసుకోవాలని దువ్వూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సురేష్‌బాబు అన్నారు. మంగళవారం ఆసుపత్రి ఆవరణలో ఆశ, ఆరోగ్య సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఇందులో డాక్టర్ మాట్లాడుతూ ఆహార భద్రత, అయోడిన్, ఉప్పు వినియోగం, కుటుంబ డాక్టర్ విధానం, వ్యాధినిరోధక టీకాలు, ఆసుపత్రిలో కాన్పులు, గర్భవతులకు పారితోషకం వంటి విషయాలపై వైద్యసిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది సీహెచ్‌వో విజయకుమారి, శివరామయ్య, మురళీధర్ మూర్తి, మునిస్వామి, మేరీ సువర్ణ పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

దువ్వూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



కులం, మతం, పార్టీలకతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌దని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నంద్యాల రోడ్డులోని కల్యాణ మండపంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో సమావేశం నిర్వహిం చారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన ఘనత చంద్రబాబుదే అని ఆయనకు మరో మారు బుద్ధి చెప్పాలన్నారు. రుణమాఫీ, బంగారు రుణాలు రద్దు, వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు తిరిగి ప్రజల మధ్యకు మోసం చేసేందుకు వస్తున్నాడని అతనికి తగు రీతిలో సమాధానం ఇవ్వాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి అందరికీ సంక్షేమం అందించిన సీఎంను ఆశీర్వదించాలన్నారు. ఆర్‌బీకేల ద్వారా రసాయన ఎరువులు అందుబాటులో ఉంచామని రైతుకు ఏడాది రూ.13,500 ప్రబుత్వం ద్వారా అందుతోందన్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఎల్లారెడ్డి, ఎంపీపీ జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య, మండల సచివాలయ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, మహబూబ్‌బాషా సర్పంచ్ చెంద్రాయుడు, గోపిరెడ్డి బాబు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక పాలనకు చరమ గీతం పాడుదాం

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అవినీతి, అరాచక, ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడుదామని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి మాజజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పాలెం గొల్లపల్లె, ఎగ్రుడి పంచాయతీలలో మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వ హించారు. 2024 సంవత్సరంలో తెదేపాకు అండగా నిలిచి చంద్రబాబు నాయుడును సీఎంని చేసుకుంటే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి కలాడి ప్రభాకర్‌రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి రవిరెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, గంగయ్య, వెంకటాద్రి నాయుడు, నాగమల్లయ్య నాయుడు, అన్నయ్య, బోనాల ధనకొండయ్య, అమృతనాయుడు, రాజు, శివమల్లి, దేవరింటి రవి, చలపతి నాయుడు, కుంటా జయ, నాగార్జున, యోగాంజుల్‌రెడ్డి, శివయ్య నాయుడు, కొండమనాయుడు, నాగిరెడ్డి, సాంబశివ య్య నాయుడు, శివమోహన్, శేఖర్, ఈశ్వరయ్య నాయుడు, మల్లి, నాయుడు, రాజు, శ్రీను, బాల సుబ్బారెడ్డి, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భోజనంలో నాణ్యత లోపిస్తే ఉపేక్షించం

– రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



పిల్లలకు వడ్డించే భోజనంలో నాణ్యత లేకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షిం చేది లేదని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం లక్కిరెడ్డిపల్లెలోని ఎస్సీ బాలుర-1, ఎస్సీ బాలుర-2 అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల చింతకుంటపల్లి అంగన్‌వాడీ సెంటర్, చౌటపల్లె గ్రామంలోని గొల్లపల్లె చౌక దుకాణ, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా అంగన్ వాడీ హాస్టళ్లలో విద్యార్థులకు ప్రభుత్వం మెరుగైన పోషణ తో కలిగిన ఆహారాన్ని అందిస్తుందని దీన్ని పిల్లలకు సక్రమంగా నాణ్యతతో కలిగిన వంటలు చేసి పెట్టాలని ఆయన సూచించారు. పిల్లల ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్ర మంలో అన్నమయ్య జిల్లా డీఎస్‌ఓ రఘురాం, ఎస్సీ హైపర్ ఆఫీసర్ జాకీర్ హుసేన్, జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రామయ్య, లిగల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సీడీపీవో పద్మావతతి, హెచ్‌డబ్ల్యూవోలు శ్రీనివాసులు, రమేష్ పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలన్నీ నెరవేర్చాం : ఎమ్మెల్యే

ఎర్రగుంట్ల ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని స్థానిక 12వ వార్డులో మంగళవారం సాయంత్రం జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం సుధీర్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్థానిక ఏరువాక గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయనకు ఘనస్వాగతం లభిం చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఇక్కడివాడినేనని పట్టణం లోని ప్రజలు తనను చాలా బాగా ఆదరించారని అందుకే ప్రతి ఒక్కరి పేర్లు నాకు తెలుసని, ఎర్రగుంట్లకు ఇచ్చిన హామీలలో 90శాతం నెరవేర్చామని సచివాలయ, గ్రామ వాలంటీర్ వ్యవస్థను తెచ్చి ప్రజల కష్టాలు తీర్చామని, ఎర్రగుంట్లకు మంచినీటి కొరత లేకుండా చేశామని తిరిగి తనను ఆదరించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎర్రగుంట్ల మండల వైసీపీ ఇన్చార్జ్ మూలే సురేంద్ర నాథ్ రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, వైసిపి నాయకులు గంగా కృష్ణారెడ్డి, వైసీపీ కౌన్సిలర్లు యూసుఫ్, డేవిడ్, మాజీ కౌన్సిలర్లు ట్రైలర్ శివ, సోషల్ మీడియా కన్వీనర్ షర్ఫుద్దీన్, డీలర్ రమణారెడ్డి, వైసిపి నాయకులు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



స్వర్గీయ ఎన్టీ రామారావుకు భారత రత్న బిరుదును ఇవ్వాలని కప నగర ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ వీరాభిమాని పి.ఉస్మాన్ ఖాన్ తన వంతు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పోస్టు కార్డు ద్వారా ఉత్తరాలు పంపినట్లు ఆయన తెలిపారు. మంగళవారం సాయంత్రం వారి కార్యాలయంలో దేశం నగర ఉపాధ్యక్షులు సుబ్బయ్య, రాయల్ కరీం సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా, టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు దస్తగిరిలు పోస్టు కార్డులు రాశారు. అవి పోస్టు ద్వారా రాష్ట్రపతికి పంపుతామన్నారు. ఎన్టీఆర్ ఎన్నో ఉన్నతమైన పాత్రలు చేపట్టారని ఎన్నో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు.

## 10న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

పోరుమామిళ్ళ రూరల్, ఫిబ్రవరి 6ప్రభాతవార్త:

శాంతిరామ్ మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ వారు పోరుమామిళ్ళలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఈనెల 10 మెగా ఉచిత కంటి వైద్య శిబిరం మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించును. ఈ మెగా ఉచిత వైద్య కంటి వైద్యంను ప్రజలు ఉపయోగించుకోవాలని యనమల సుధాకర్ కోరారు.

## అన్నదానం మహాపుణ్యం

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



పేదలకు అన్నదానం చేయడంలో సంతృప్తినిస్తుందని వైఎస్‌ఆర్‌సీపీ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అభిప్రాయపడ్డారు. అఫ్జల్‌ఖాన్ జన్మదిన సందర్భంగా మంగళవారం కడప నగరంలో వేడుకలు నిర్వహించారు. అప్సరా కూడలి, వైవీ స్ట్రీట్, సంధ్యా సర్కిల్, రవీంద్రనగర్ కూడళ్లలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. కార్యక్రమాలలో యువ నాయకులు రషీద్‌ఖాన్, ఫవాజ్ ఖాన్, అబిద్, సాజిద్, ఆసిఫ్, అబ్దుల్, ఖాజా, ఫైజన్, వెంకటేశ్వర్లు, ఈశ్వర్ రెడ్డి, అమనుల నాయుడు, ప్రకాష్, అఫ్జల్‌ఖాన్ యువత పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిని ఆదిలోనే గుర్తిస్తే నయం చేయొచ్చు

వేంపల్లె, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :



స్పర్శ లేని మచ్చలు కుష్టు వ్యాధి లక్షణాలై ఉండవచ్చని డీపీఎంవో రమణారెడ్డి అన్నారు. వేంపల్లెలోని టి.వెలమవారిపల్లె పాఠశాలలో మంగళవారం కుష్టు వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లైతే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. మొదట్లోనే గుర్తించి చికిత్స చేయడం ద్వారా వికలత్వం కలగకుండా చూడవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాంబశివారెడ్డి, వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## క్యాలెండరు ఆవిష్కరణ

వేంపల్లె, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :



వేంపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం వేంపల్లె మండల సమితి ఆధ్వర్యంలో 2023 నూతన క్యాలెండరును వేంపల్లె పంచాయతీ ఈవో రవిశంకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్యాలెండరు కార్మికుల దగ్గర ఉండడం ఎంతో ఉపయోగకరం అన్నారు. భవన నిర్మాణ కార్మికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల అధ్యక్షుడు బి.రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి బాలాజి, వేంపల్లె మండల నాయకులు దస్తగిరి, నాగేశ్వరరావు, నాగేంద్ర పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో స్వేచ్ఛను అరికట్టాలి

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



రాయచోటిలో కొంత మంది నాయ కులు, యువకులు సోషల్ మీడియాలో ఉన్న స్వేచ్ఛను ఆసరాగా తీసుకొని ప్రతి నాయకుడు, హద్దు మీరి ప్రతి విషయంలో సర్వ సమాజం సిగ్గు పడేలాగా వ్యవ హరిస్తున్నారని అన్నమయ్య జిల్లా డీసీసీ మైనార్టీ ప్రెసిడెంట్ ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో స్వేచ్ఛ వీళ్ళకి? ఇదేనా మన భారత సంస్కృతి? ఇదేనా మన సెక్యులరిజం? ఇదేనా మన ప్రజాస్వామ్యం ఈ రోజు రాజ కీయ నాయకులు మాట్లాడుకుంటున్న మటలను చూస్తే సర్వ సమాజమే తల దించుకునేలా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పాలకులు జోక్యం చేసుకొని ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా, ప్రింట్ మీడియాలో ఉన్న స్వేచ్ఛను తగ్గించుటకు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాన్నారు. ఇందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకుని రావాలని మనవి చేస్తున్నానన్నారు.

## చెత్త నుండి సంపద సృష్టిపై సిబ్బందికి అవగాహన

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :



పులివెందులలోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న చెత్తను సెగ్రేషన్ చేసే పనులపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమీషనరు నరసింహారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బి. కొత్తకోట సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయండి

రాయలసీమ రీజినల్ డైరెక్టర్ పివివిఎస్ మూర్తి

బి. కొత్తకోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :



రాయలసీమ రీజనల్ లోని మున్సిపాలిటీలలో ఎలాంటి ఆర్థిక అవకతవకలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని, ప్రతి నెల ఆయా మున్సిపాలిటీల్లో కమిషనర్, మేనేజర్, అకౌంటెంట్, ఆదాయ వ్యయాలకు సంబంధించిన లెక్కలు సరిచూడడం ప్రతిదీ ఆన్ లైన్ అయిందా లేదా అని చూడడం బాధ్యతగా చేపట్టేలా ఆదేశించామని రాయలసీమ రీజనల్ డైరెక్టర్ పివివిఎస్ మూర్తి అన్నారు. మంగళవారం ఆయన బి. కొత్తకోట నగర పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. 2001- 2002 సంవత్సరంలో కొన్ని అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయని, వచ్చిన ఫిర్యాదులపై స్థానిక మున్సిపల్ అధికారులతోనూ ఆడిట్ అధికారులతోనూ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ రీజనల్‌లో 42 మున్సిపాలిటీలు ఉన్నాయని, అత్యధిక మున్సిపాలిటీల్లో ఆన్ లైన్, ఈ ఆఫీస్ ద్వారానే ఆదాయ వ్యయాలు అనుమతులు జరుగుతున్నాయని కనుక ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేదని తెలిపారు. అయితే కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీల్లో ఇప్పుడిప్పుడే ఆన్ లైన్ ప్రక్రియ జరుగుతున్నదని తెలిపారు. బి. కొత్తకోట నగర పంచాయతీ లో కూడా రాబోయే జూన్ నుంచి వంద శాతం ఆన్ లైన్ ప్రక్రియ ద్వారానే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బి. కొత్తకోట అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని స్థానిక మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ నరసింహప్రసాద్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో మరమ్మ తులకు గురైన రోడ్లు, కాలువలు, కొత్తగా అభివృద్ధి చేయాల్సిన రోడ్లు కాలువలపై పూర్తి స్థాయి ప్రణాళికలు తయారుచేసి ఇవ్వాలని ఆయన ఆదేశించారు. నగర పంచాయతీ పరిధిలో రీ సర్వే నిర్వహించి ప్రభుత్వ ఆస్తులు, పంచాయతీ ఆస్తులు గుర్తించి ఆక్రమణకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అనాథ వృద్ధులకు ఉచిత దంత వైద్య శిబిరం

ఆసరా కోల్పోయిన వృద్ధులకు చేయూతనిస్తాం

- డా॥ సత్య ప్రసాద్, డా॥ హరిత



అనాథ వృద్ధులకు భోజనం అందిస్తున్న డా॥ సత్య ప్రసాద్, డా॥ హరిత, అనాథ వృద్ధులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహిస్తున్న డా॥ సత్య ప్రసాద్.

బద్వేలు, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త : పట్టణంలోని తెలుగు గంగ కాలనీ ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహంలో ఉండే అనాథ వృద్ధులకు మంగళవారం శ్రీ సత్య ప్రసాద్ దంత వైద్యశాల నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా డా॥ జి.ప్రసాద్, డా॥ డి.హరిత లు ఉచిత దంత పరీక్షలు చేపట్టి వారికి అవసరమైన మందులు, పేస్ట్‌లు, బ్రష్‌లను అందజేయడంతో పాటు పలువురు వృద్ధులకు రుచికరమైన భోజనం (బిర్యాని), పండ్లు, స్వీట్లను వారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం శ్రీ సత్య ప్రసాద్ దంత వైద్యశాల వైద్య నిపుణులు డా॥ జి.ప్రసాద్, డా॥ హరితా లు మాట్లాడుతూ అనేక రకాలుగా ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులను దృష్టిలో పెట్టుకొని తమ హాస్పిటల్ వార్షికోత్సవం సందర్భంగా పలువురికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి అవసరమైన మందులను అందజేయడం జరిగిందన్నారు. వయసు పై బడిన వృద్ధులు దంతాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిరోజూ రెండు పూటలా దంతాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. అనాథ వృద్ధుల బాగోగులను చూసుకుంటున్న ఆశ్రమ నిర్వాహకులు, సంఘ సేవకులు పిడతల రవి కుమార్‌ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మహేష్, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

పెనగలూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



గుండెపోటుతో ఉపాధ్యాయుడు దేవరపల్లి నారాయణ మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని ఇండ్లూరుకు చెందిన ఉపాధ్యాయుడు కంబాలకుంట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం పాఠశాల నుండి ఇంటికి వచ్చిన తరువాత చాతినొప్పి అని చెప్పి కుప్పకూలి మృతిచెందినట్లు బంధువులు తెలిపారు.

## ఉద్యోగాలు, యాడ్స్ ప్రమోషన్‌తో భారీ ఆదాయం పొందండి

(మొదటి పేజీ తరువాయి)

**జాబ్ పేరిట సైబర్ మోసం చేస్తారిలా..**

మొబైల్‌కు ఒక మెసేజ్ పంపి ఆ లింక్ ఓపెన్ చేయగా అందులో పార్ట్ టైం జాబ్‌కు అర్హుడు అని వాట్సాప్‌కి మెసేజ్ వస్తుంది. ఫోన్ నెంబర్లు పంపి వారితో మాట్లాడమని చెప్పి వారితో మాట్లాడితే ఓ నకిలీ వెబ్ సైట్‌ఈదే558.కామ్ నందు రిజిస్టర్ కావాలని చెబుతారు. అందులో పొందుపరచగానే ఒక ప్రోడక్ట్‌ను పెట్టుబడి పెట్టి ప్రమోట్ చేయమని, అది ఆన్‌లైన్‌లో ఎక్కువ మంది కస్టమర్స్‌ని చేస్తే వారు ప్రోడక్ట్ కొంటారంటూ నమ్మిస్తారు. మీకు పెట్టుబడి డబ్బులతో పాటు కమీషన్ వస్తుందని ఆశ చూపిస్తారు. యూపీఐ ఐడీలను పంపి బాధితుల నుంచి పేటీఎం, గూగుల్ పే ద్వారా పెద్ద మొత్తంలో నగదును ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటారు. వారు చెప్పిన టాస్క్‌లు అన్నీ పూర్తయిన తరువాత కూడా చెప్పిన నగదు పంపకుండా మోసం చేస్తారు. పలు మార్లు ఫోన్ చేసినా సైబర్ నేరగాళ్లు స్పందించరు. అమాయకులను బురిడీ కొట్టిస్తూ రూ.లక్షలకు లక్షలు దోచేస్తారు.

**యూ ట్యూబ్‌లో యాడ్ ప్రమోషన్ ఉద్యోగం పేరిట ఘరానా మోసాలకు తెగబడుతున్న సైబర్ నేరగాళ్లు**

ఇంజినీరింగ్ పూర్తయి ఉద్యోగ ప్రయత్నం చేస్తున్న ఒక వ్యక్తికి నౌకరీ. రిజిస్ట్రేషన్ నకిలీ వెబ్‌సైట్ ద్వారా ఉద్యోగం ఆఫర్ చేస్తున్నట్లు మెసేజ్ పంపి నకిలీ కంపెనీ వాట్సాప్ గ్రూప్‌లో రెజ్యూమ్ పంపించాలని చెబుతారు. అనంతరం యూ ట్యూబ్ చానెల్స్‌ని సబ్‌స్క్రైబ్ చేసి స్క్రీన్ షాట్స్ పెట్టితే సైబర్ నేరగాళ్లు ఒక ఛానెల్‌కు రూ.50తో రూ.150 తొలుత ఇచ్చినట్లు ఆశ చూపి తరువాత పెద్ద మొత్తంలో డబ్బులు బదిలీ చేయించుకున్న అనంతరం అసలు మోసానికి తెరతీస్తారు. ఇన్‌కం ట్యాక్స్‌లు కడితేనే ఇస్తాం అని చెబుతూ వారు చెప్పిట్లే మళ్లీ మళ్లీ రూ.లక్షల్లో నగదు బదిలీ చేసిన తరువాత స్పందించకుండా మోసం చేస్తారు. కాబట్టి ఎవరూ ఇలాంటి మోసాల బారిన పడవద్దని జిల్లా ఎస్పీ అన్బురాజన్ సూచించారు. బ్యాంక్ నుంచి కాల్ చేస్తున్నామని, మీ ఆధార్ అప్ డేట్ చేశారా అంటూ, మీ ఏటీఎం కార్డు బ్లాక్ అయిందంటూ, మీ అకౌంట్‌కు ఆధార్ అప్‌డేట్ చేయాలంటూ రక రకాలుగా సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి మాయ చేస్తారని ఇలాంటి ఎటువంటి ఫోన్లకు స్పందించరాదన్నారు. ఆలాగే రుణ యాప్‌ల భారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సురక్షితన గుర్తింపు పొందిన ఫైనాన్సియల్ కంపెనీలు లేదా బ్యాంకులలో తీసుకోవడం సురక్షితమని జిల్లా ఎస్పీ అన్బురాజన్ సూచించారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపిపి

పుల్లంపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఒప్పించగలను... మెప్పించగలను... అరచి పని చేయించగలనని పుల్లంపేట మండల పరిషత్ అధ్యక్షుడు ముద్దా వెంకటసుబ్బారెడ్డి (బాబుల్‌రెడ్డి) అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సభాభవనంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీలో సర్పంచ్‌లను అడిగి పనులను నమోదు చేయాలని, అలా కాకుండా మీ సిబ్బంది రాసుకొనిపోయి సంతకాలు పెట్టమని సర్పంచ్‌లను అడగవద్దని ఆయన ఉపాదిహామి అధికారులను ఆదేశించారు. ఆ విధంగా సర్పంచ్ ద్వారా పనులను నమోదు చేస్తే అది గ్రామానికి ఉపయోగ పడుతాయని ఆయన పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో ఎండాకాలం అడవి జంతు వులు గ్రామాల వైపు వస్తాయని, ఈ విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడం వల్ల అవి తగిలి చనిపోతే కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కాబట్టి ఈ విషయంలో రైతులకు సమాచారం ఇచ్చి విద్యుత్తు కంచెలు ఏర్పాటు చేయకుండా చూడాలన్నారు. విద్యుత్తు వైర్లు మరమ్మతులు, లైన్లు బాగాలేనప్పుడు ఎ.ఇ.ని సంప్ర దించి వాటిని సరిచేసుకోవాలని సర్పంచ్‌లకు సూచించారు. తహశీల్దారు నరసింహకుమార్ రెవెన్యూశాఖకు సంబంధించిన పలు విషయాలను తెలిపారు. వివిధ శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు వారి వారి నివేదికను సభ ముందు వినిపించారు. మండల సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుంచి మా ట్లాడాల్సిందిగా ఎంపిపి కోరడంతో అక్కడ సూపర్‌వైజర్ వచ్చి మాట్లాడటానికి ప్ర యత్నించగా కొంత ఎంపిపి కోపోద్రిక్తుడై మీరు సిడిపిఓనా, సిడిపిఓ వచ్చి మాట్లాడిల్సిందిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో సమావేశంలోనే ఉన్న సిడిపిఓ మొక్కుబడిగా నివేదికను సభ్యులకు వివరించడం ఇక్కడ కొసమెరుపు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిడిఓ, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- అర్బన్ హెల్త్ సెంటర్ డా॥ సయ్యద్ జియావుల్లా

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త :



ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు సంబంధించి మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని బద్వేలు మున్సిపాలిటీ మరియు గోపవరం పరిధిలో ఉన్న ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే వైద్య సేవలను సద్వి నియోగం చేసుకోవాలని గోపవరం మండలం గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ డా॥ సయ్యద్ జియావుల్లా అన్నారు. ఈ సందర్భంగా వార్త విలేకరితో వారు మాట్లాడుతూ అర్బన్ హెల్త్ సెంటర్‌లో షుగర్, బిపితో పాటు పలు రకాల రక్త పరీక్షలను నిర్వహిస్తారని చెప్పారు. రోజూ ఉదయం, సాయంత్రం వాకింగ్, జాగింగ్, యోగా, నడక లాంటి వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండ వచ్చన్నారు. అలాగే ఆహారపు అలవాట్లలో కూడా మార్పులు చేసుకోవాలన్నారు. అప్పుడే అనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్య పరీక్షలకు వచ్చిన పలువురికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.

## వ్యవసాయానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలి

రామాపురం.ఫిబ్రవరి07 ప్రభాతవార్త



కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో కేటాయింపులను పూర్తిగా తగ్గించేసిందని, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి కోరారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ డిల్లీ ధర్నాల నేపథ్యంలో రైతు సంఘాల ప్రతినిధులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖిత పూర్వక హామీలను కూడా పట్టించుకోలేదని అన్నారు. 25 వేల కోట్ల రూపాయలు అవసరమైన పోలవరం ప్రాజెక్టుకు కేవలం 478 కోట్లు మాత్రమే కేటాయించి ఏ విధమైన అనుమతులు లేని కర్ణాటకలోని ఎగువ భద్ర ప్రాజెక్టుకు 5300 కోట్లు రూపాయలు కేటాయించడం ఏం న్యాయమని ప్రశ్నించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 30 శాతం కోత విధిండం వల్ల పని దినాలు కోల్పోయి వ్యవసాయ కార్మికులు వీధిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార భద్రతకు నిధులు తగ్గాయన్నారు. నరేంద్ర మోదీ మోసపూరిత విధానాలను 9వ తేదీన జిల్లా అంతట ఎండగట్టాలని కోరారు. కార్య క్రమంలో అశోక్ పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో శ్రీచైతన్య విద్యార్థికి బహుమతి

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



ఎన్‌జీవో కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల ప్రధాన శాఖలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.వెంకట వత్సల్ రాష్ట్ర స్థాయిలో జరిగిన టాలెంట్ సెర్చ్ పరీక్షలో బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కడప డివిజన్ ఏజీఎం డి.రమణయ్య ప్రాంతీయ సంచాలకులు మహబూబ్‌బాషా విద్యార్థిని ప్రశంసించారు. విద్యార్థి జేడీ మువ్వా రామలింగంగారి చేతుల మీదుగా రూ.2వేలు నగదుతో పాటు సర్టిఫికెట్, షీల్డ్ అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుబ్బోజి, కోఆర్డినేటర్ కుటుంబరావు, వైస్ ప్రిన్సిపల్ కె.జీవానందం, డీన్ నాగనరేంద్ర, సి.బ్యాచ్ ఇన్‌ఛార్జి వరప్రసాద్, క్యాంపస్ ఇన్‌ఛార్జి వెంకటరాజు, విద్యార్థి తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు (హెడ్మాస్టర్), లావణ్య (వార్డెన్) తదితరులు పాల్గొన్నారు.

**పాసుపోర్టు పోయినది**

షేక్‌గౌస్ బాష s/o షేక్ అజ్మతుల్లా డో.నెం. 16/490-10, గౌస్ నగర్, కడప సిటి, కడప జిల్లా, ఎ.పి. నా పాస్‌పోర్టు ఇంటి వద్ద నుండి క్రిష్ణా సర్కిల్ వద్ద పోయినది. నా పాస్‌పోర్టు నెం. వి3758612 దొరికినచో ఈ క్రింది నెంబరుకు తెలుపగలరు. సెల్ : 8639782889.

## ఆంజనేయస్వామికి వైభవంగా విశేష పూజలు

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త :



మాఘ మాసం పురస్కరించుకొని పట్టణంలోని సిద్ధవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం తెల్లవారుజామున ఆంజనేయ స్వామికి వేద పండితులు వీరేశాచార్యులు మంత్రోచ్చరణల మధ్య పంచామృతాభిషేకం, ఆకు పూజ, సింధూరం అర్చన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం అభిషేకం ఉభయదాతలుగా తుమ్మలపెంట సురేష్ బాబు, సతీమణి జయప్రదా దేవి, నరసింహా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ అడవి నరసింహ, సతీమణి లక్ష్మి మమత కుటుంబ సభ్యుల గోత్ర నామాలతో స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అలాగే మారుతీ భజన మండలి ట్రస్ట్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామికి పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మ్రొక్కులను తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూరు రమణతో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

దువ్వూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



కులం, మతం, పార్టీలకతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌దని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నంద్యాల రోడ్డులో గల కల్యాణమండపంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన ఘనత చంద్రబాబుదే అని ఆయనకు మరో మారు బుద్ధి చెప్పాలన్నారు. రుణమాఫీ, బంగారు రుణాలు రద్దు, వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు తిరిగి ప్రజల మధ్యకు మోసం చేసేందుకు వస్తున్నాడని అతనికి తగు రీతిలో సమాధానం ఇవ్వాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి అందరికీ సంక్షేమం అందించిన సీఎంను ఆశీర్వదించాలన్నారు. అర్హత గల వారికి ఇళ్లు, పింఛన్లు ఏది కావాలన్నా వాలంటీర్ల ద్వారా పథకాలు అందిస్తున్నారని, వాలంటీర్లు, కన్వీనర్లు చేసిన పనులు ప్రతి ఇంటికి వెళ్లి తెలపాలన్నారు. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో జరిగిన అవినీతి అందరికీ తెలిసిందే అన్నారు. నేడు ఎటువంటి అవినీతి లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వాలంటీర్లు, కన్వీనర్లే రథసారథులని వారు తిరిగి సీఎం జగన్‌ను తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మారాయని కార్పొరేట్ విద్య అందిస్తున్నారన్నారు. రైతులకు సకాలంలో ఇన్‌ఫుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందించిన ఘనత సీఎందే అని ఈ మండలంలో గతేడాది రూ.10కోట్ల మేర ఇన్సూరెన్స్ అందించామన్నారు. అమ్మఒడి, విద్యా వసతి దీవెన తదితర సంక్షేమ పథకాలు ప్రజలందరికీ వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గపు పాలనను ఆయన తన ప్రసంగంలో వివరించారు. ఆర్‌బీకేల ద్వారా గిట్టుబాటు ధర అందిస్తున్నా మని రసాయన ఎరువులు అందుబాటులో ఉంచామని రైతుకు ఏడాది రూ.13500 ప్రభుత్వం ద్వారా అందుతోందన్నారు. గతంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో 95% అమలు చేశామని ఈ ఘనత వైకాపాకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఎల్లారెడ్డి, ఎంపీపీ జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య, మండల సచివాలయ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, మహబూబ్‌బాషా సర్పంచ్ చెంద్రాయుడు, గోపిరెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు సూత్రాల అమలుపై విస్తృత ప్రచారం చేయండి

వేంపల్లె, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్ అహమ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యశర్మ మంగళవారం వేంపల్లెలో కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డిని కలిసి జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై రాబోయే సార్వత్రిక ఎన్నికలకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి వారికి పలు సలహాలు, సూచనలు చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పట్ల మొగ్గు చూపుతున్నారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలంటే మండల కమిటిలు బాగా పనిచేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమకు, కడప జిల్లాకు చేస్తున్న అన్యాయంపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. కడప-రాయచోటి-బెంగళూరు రైలు మార్గం నిర్మాణం, సెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు, కొప్పర్తి పారిశ్రామికవాడ, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేయాలన్నారు.

## నేటి నుండి నూతన బస్టాండు నుండి రాకపోకలు

పులివెందుల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :



పులివెందులలో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ బస్టాండు నుండి బుధవారం నుండి ఆర్టీసీ బస్సుల రాకపోకలు జరుగుతాయని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. రూ.35కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో ప్రయాణికుల సేవలే లక్ష్యంగా 18ప్లాట్‌ఫాంల నిర్మాణాలతో నిర్మించిన నూతన వైఎస్ఆర్ బస్ టెర్మినల్‌ను డిసెంబర్‌లోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ప్రస్తుతం అన్నిరకాల వసతులు కల్పించగా బుధవారం నుండి బస్సు సర్వీసులు నూతన బస్టాండు నుండి కొనసాగుతాయని అధికారులు తెలియజేయగా నూతన బస్టాండులోని పరిస్థితులను ఓఎస్డీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజరు ఉమామహేశ్వర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడుదాం రండి

సంబేపల్లి.ఫిబ్రవరి07 ప్రభాతవార్త



వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడదాం రండి అంటూ సంబేపల్లి మండల టిడిపి అధ్యక్షులు రెడ్డియాదవ్ అన్నారు. మంగళవారం దేవపట్ల గ్రామ కట్టుగుత్తపల్లిలో టిడిపి మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు భయ్యారెడ్డి, ఖాదర్‌హుస్సేన్‌తో కలిసి ఇంటింటికి తిరిగి మన రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనకు గుణపాఠం చెప్పే రోజులు రానున్నాయన్నారు. వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి అరాచకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శంకర, వెంకటరమణారెడ్డి, ఆది నారాయణ, విశ్వనాథరెడ్డి, శంకర్, లక్ష్మయ్య, అనిల్‌కుమార్, నాగూర్, చిన్నరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేష వాహనంపై భక్తులకు కనువిందు చేసిన రంగనాథస్వామి

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :



శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పులివెందులలోని రంగనాథస్వామి సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన మండపంలో మంగళవారం శేష వాహనంపై శ్రీరంగనాథస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు భక్తులకు కనువిందు చేశారు. ఇందులో భాగంగా మూడోరోజు స్వామివారికి శేష వాహనంపై కొలువు దీర్చి అందంగా ముస్తాబు చేశారు. ఆలయ ఛైర్మన్ సుధీకర్‌రెడ్డి, ఈవో కె.వి.రమణ, అర్చకులు క్రిష్ణరాజేష్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందుతుంది

రాయచోటి.ఫిబ్రవరి07 ప్రభాతవార్త



స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో విద్యార్థులలో క్రమశిక్షణ, సామాజిక సేవ, దేశ భక్తి పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్‌ను స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కౌట్స్ క్రమశిక్షణకు మారు పేరుని, విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి స్కౌట్స్‌లో చేరాలన్నారు. స్కౌట్ సర్టిఫికేట్ కలవారికి విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని స్కౌట్ అధికారులను ఆదేశించారు. రిపబ్లిక్ డే పేరేడ్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్రదర్శించిన కవాతు పలువురిని ఆకర్షించిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ శిక్షణా కేంద్రం అభివృద్ధిపై జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీకర్‌లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

## విద్యార్థుల కోసం ఆధార్ క్యాంపులు

-గ్రామ, వార్డు సచివాలయ జిల్లా అధికారి మనోహర్‌రాజు

రాయచోటి.ఫిబ్రవరి07 ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆధార్ కార్డుల్లో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని గ్రామ, వార్డు సచివాలయ జిల్లా అధికారి మనోహర్‌రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం నుంచి 4 రోజులుపాటు జిల్లా వ్యాప్తంగా 132 జూనియర్ కాలేజీలలో ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహిస్తున్నామన్నారు. కనీసం పదేళ్ల వ్యవధిలో ఒక్కసారైనా ఆధార్ కార్డులో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని యూఐడిఏఐ నిబందన తీసుకొచ్చిన విషయం తెలిసిందే అన్నారు. జిల్లాలో పదేళ్ల వ్యవధిలో ఒక్కసారి కూడా తమ ఆధార్ కార్డులో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోనివారు దాదాపు 24667 మంది ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో ప్రతినెలా ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. 7 సంవత్సరాల నుంచి 17 సంవత్సరాల వయస్సు వారికి ప్రభుత్వం పూర్తి ఉచితంగా బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తోందన్నారు. సచివాలయాల్లో నిర్వహించే ప్రత్యేక ఆధార్ క్యాంప్‌ల్లో ఆధార్ కార్డులో బయోమెట్రిక్ అప్‌డేట్ సేవలను ఉచితంగా అందజేయడంతో పాటు నిర్ణీత రుసుంతో అదనంగా మరో 10 రకాల ఆధార్ సేవలను పొందే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. బయోమెట్రిక్ అప్‌డేట్, పేరుమార్పు, పుట్టిన తేదీ వివరాల మార్పు, జెండర్, చిరునామా మార్పు సేవలతో పాటు కొత్తగా ఆధార్ వివరాల నమోదు, ఆధార్ కార్డు డౌన్‌లోడ్ సేవలను కూడా ఆక్యాంప్‌ల్లో పొందవచ్చు అన్నారు. విద్యార్థులు ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మోడీ కబడ్డీ టోర్నమెంటు ముగింపు

పీలేరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్తః



రెండు రోజులు పాటు భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించినటువంటి కబడ్డీ టోర్నమెంటు నందు నేడు సెమీఫైనల్ మ్యాచ్‌లు నిర్వహంచారు. ఈపోటీల నందు మొదటి విజేతగా సదుం టీమ్ గెలుపొందగా రెండవ బహుమతి ఏజీ పల్లె, మూడవ బహుమతి పీలేరు సీఎస్ఆర్ డిగ్రీ కళాశాల గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్రకుమార్‌రెడ్డి యువమోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మనపల్లె పురుషోత్తం ఆద్వర్యంలో మొదటి బహుమతి రూ.15వేలు, ద్వితీయ బహుమతి రూ.10,000, తతీయ బహుమతి రూ. 5000లను మెమోంటోలను అందజే యడం జరిగింది. ఈసందర్భంగా నరేంద్రకుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాజం లో అనేకమంది యువకులు క్రీడలపై ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు భారతదేశంలోని అనేక మంది పూర్వీకులు మహనీయులు వారి యొక్క ఆలోచన విధానాలను పునికిపుచ్చుకుని ఆశయాల సాధన కోసం పనిచేసే యువతీ యువకులు దేశభక్తిని సమాజం పట్ల అవాహన పెంచుకోవాలని కోరారు. కార క్రమంలోభాజాపా సుండుపల్లె నాయకులు రాజు,

## మైనారిటీల సంక్షేమం గురించి మాట్లాడే అర్హత వైకాపా, టీడీపీ, జనసేనలకు లేదు

ఏపీ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు మహబూబ్‌బాషా

పీలేరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్తః



పీలేరు మైనారిటీ సంక్షేమం గురించి మాట్లాడే అర్హత అధికార పార్టీ వైకాపా ప్రతిపక్షాలు టీడీపీ, జనసేన పార్టీలకు లేదని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఉపాధ్యక్షులు మహబూబ్‌బాషా అన్నారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2004లో అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లీం మైనారిటీలకు 4 శాతం ఫీజురీజయంబర్స్‌మెంటుతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి మైనారిటీల ఆర్థిక సామాజిక రాజకీయంగా అభివద్ధికి తోడ్పాటు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. తెదేపా కేంద్రంలో బీజీపీప పొత్తు పెట్టుకుని మైనారిటీలకు మొండి చేయి చూపించారని 2014లో ఎన్నికల్లో 175 నియోకవర్గాలకుగాను మైనారిటీలకు ఒక్క ఎమ్మెల్యే సీటు ఇచ్చి చేతులు దులుపుకున్న సంగతి అందరికె తెలుసు, అధికారంలోకి వచ్చిన తరువాత ఒక మైనారిటీ మంత్రి పదవి లేకుండా చేసిన ఘనత టీడీపీ పార్టీకి దక్కుతుందని అన్నారు. బాజాపా బలపరిచిన అభ్యర్థికి రాజ్యసభ ఇచ్చిన ఘనత కూడా టీడీపీ, వైసీపీలకు దక్కుతుందని అన్నారు. ఎన్ఆర్‌సీ, ఎన్‌పీఆర్ పౌరసత్వం బిల్లు బీజేపీ తీసుకొస్తే దానికి రాష్ట్రం నుంచి రెండు ప్రాంతీయ పార్టీలు పోటీపడి బలపరిచిన సంగతి ఇంకా మైనారిటీలు మరచిపోలేదు. ఎన్నికలు వస్తున్న తరుణంలో మైనారిటీల భజన చేయడానికి టీడీపీ వైసీపీ, జనసేన క్యూ కడుతున్నాయన్నారు. రొంపిచెర్లలో ఫెక్సీలు చించివేత ముస్లీంలకు అంటగట్టి వారి మీద మర్డర్ కేసులు నమోదు చేసి జైలుకు పంపారన్నారు. మీరు ముస్లీం మైనారిటీల సంక్షేమం పథకాలు గురించి మాట్లాడటం చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు.

## తనిఖీల అనంతరం కోర్టుకు సమర్పిస్తాం

పెనగలూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



పత్రాలన్ని తనిఖీల అనంతరం కోర్టుకు సమర్పిస్తామని జడ్‌పి సిఇఒ ఎం.సుధాకర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఐదు పంచాయతిల్లో కోవిడ్ సమయంలో ఖర్చు చేసిన నిధులపై కోడూరు మల్లికార్జున ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ బిల్లులను సిఇఒ పరిశీలించారు. మొత్తం 8 పంచాయతిల్లో నిధులు దుర్వినియోగమయ్యాయని, గత సంవత్సరం అక్టోబరులో ఇచ్చిన ఫిర్యాదు మేరకు జడ్‌పి సిబ్బంది మండలంలో సిద్ధవరం, ఎన్ఆర్ పురం, సింగారెడ్డిపల్లె, కొండూరు, కట్టావారిపల్లెలో ఆయా సెక్రటరిలు ఆధ్వర్యంలో బిల్లులన్ని పరిశీలించారు. ఓబిలి, పెనగలూరు, నల్లపురెడ్డిపల్లె బిల్లులను తనిఖీ చేయాల్సి ఉందని, మొత్తం తనిఖీ అనంతరం కోర్టుకు సమర్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి ఎఒ రంగాచారి, సునీల్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో చెప్పిన హామీలన్ని నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే

గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల

చిట్వేలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం చెప్పిన హామీలన్ని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 'గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని' మంగళవారం చిట్వేలి మండలం సిఎం రాచపల్లి సచివాలయ పరిధిలోని ఎస్‌టికాలని, బిసి కాలని, అలివేలు మంగాపురం, అరుంధతివాడ, వడ్డిపల్లి తదితర గ్రామాల్లో పర్యటించిన కొరముట్లకు ప్రజలు పూలబాటతో బ్రహ్మరథం పట్టారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటివద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పేరు పేరునా పలుకరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వెలుబుచ్చిన సమస్యలను వెంటనే అధికారులకు సూచించి పరిష్కరించాలని ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా నిలబెట్టాలని కోరారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవ్వ శ్రీనివాసులురెడ్డి, ఎంపిపి చంద్ర, జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ సుకుమార్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కొండూరు త్రివిక్రమ్‌రాజు, మధుసూదన్‌రాజు, సుబ్రమణ్యంరాజు, తిప్పన దుర్గయ్య, శ్రీను, లక్ష్మీకర్, శంకర్‌రెడ్డి, నవీన్, మధు, ఎంపిటిసిలు, తహశిల్దారు మురళీకృష్ణ, సిఐ విశ్వనాథ్‌రెడ్డి, ఎస్ఐ సుభాష్ చంద్రబోస్, అన్నిశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## లక్షీదేవమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రామాపురం.ఫిబ్రవరి07 ప్రభాతవార్త



మండల కేంద్రంలో నివాసముంటున్న నల్లగుట్టపల్లి గ్రామానికి చెందిన సీతారామరెడ్డి సతీమణి రామాపురం మండల ఎంపిపి విజయలక్ష్మి తల్లి అయోధ్యపురం లక్ష్మీదేవమ్మ గత కొంతకాలంగా హైదరాబాదులో అనారోగ్యంతో చికిత్స చేయించుకుని శనివారం మండల కేంద్రమైన రామాపురం చేరుకుని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటూ మంగళవారం తెల్లవారిజామున తుదిశ్వాస విడిచారు. స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న రమేష్‌కుమార్‌రెడ్డి లక్ష్మీదేవమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్షయరహిత సమాజాన్ని నిర్మించడమే మన ధ్యేయం

-టిబి యూనిట్ అధికారి డా.వినయ్‌బాబు

గాలివీడు.ఫిబ్రవరి07 ప్రభాతవార్త



క్షయవ్యాధి నిర్మూలనకు అధికారులతో పాటు ప్రజలు కూడా కృషి చేయాలని లక్కిరెడ్డిపల్లి టిబి యూనిట్ అధికారి డా.వినయ్‌బాబు పిలుపునిచ్చారు. మంగళవారం గాలివీడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారందరికి తప్పనిసరిగా గళ్ల పరీక్ష చేయించాలని సూచించారు. పరీక్షలో క్షయ వ్యాధి సోకినట్లు తేలితే తగిన విధంగా మందులు అందించి చికిత్స ప్రారంభించాలని తెలిపారు. క్షయ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని, ఎవరైనా దాతల ద్వారా ఉచితంగా పౌష్టికాహారం ఇప్పించడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. సరైన సమయంలో వ్యాధిని గుర్తించి చికిత్స అందించినట్లయితే సమాజం నుంచి క్షయ వ్యాధిని ప్రారదోలవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డా.రాధామాధవి, డా.మహమ్మద్ రఫీక్, పిహెచ్ఎన్ షమీమ్ తార, ఆరోగ్య పర్యవేక్షకులు కె.మహేశ్వరరెడ్డి, రామతులసి, టిబి పర్యవేక్షలు హరి, ఎస్‌టిఎల్ఎస్ గంగన్న, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫుడ్ కమీషన్‌తో కలిసిన వసతి గృహ సంక్షేమ అధికారులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు

రాయచోటి.ఫిబ్రవరి07 ప్రభాతవార్త



రాష్ట్ర ఫుడ్ కమీషన్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డిని, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఆర్.మనోహర్‌రెడ్డి మంగళవారం కలిసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్నమయ్య జిల్లాలో రాష్ట్ర ఫుడ్ కమీషనర్ ప్రతాప్‌రెడ్డి గత రెండు రోజులుగా పర్యటన నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనను కలిసి వసతి గృహాల సమస్యలు, పై చర్చించినట్లు మనోహర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు మెనూ ప్రకారం విద్యార్థులకు బోజనాలు అందించడం జరుగుతున్నదని ఆయనకు తెలిపారు. అదే విధంగా వివిధ సమస్యలును రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కమీషనర్‌ను కోరినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఏటి గట్టు ఆక్రమిత భూములు స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గం లోని అనంతరాజుపేట సమీపాన ఉన్న నదీ పరివాహక ప్రాంతం ఏటి గట్టు భూములను కోడూరు పట్టణానికి చెందిన ఓ బడా నాయకుడు ఆక్రమించడంతో పత్రికల ద్వారా అధికారులకు సమాచారం అందిన వెంటనే తహసీల్దారు రామ్మోహన్ తన సిబ్బందితో యంత్రాల ద్వారా ఆక్రమించిన భూమిని స్వాధీనపరచుకొని ఆక్రమదా రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటటామని హెచ్చరించడంతో రెవెన్యూ అధికారులపై పట్టణ వాసులు ప్రశంసించారు. ఇలాంటి ఆక్రమణదారులపై రెవెన్యూ అధికారులు కొరఢా ఝుళిపిస్తే ఎక్కడా ఆక్రమణలు జరగవని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధి హామీ పనుల ద్వారా వర్షపు నీటిని ఒడిసి పట్టండి

- ఏపీవో వెంకటేశ్వర్లు

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు, కుంటల్లో కందకాలు తవ్వి వర్షపు నీటిని ఒడిసి పట్టేలా పనులు చేపట్టాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని రాళ్ల చెరువు పల్లి చెరువులో నీటిని ఎక్కువ నిల్వ చేసేలా ఉపాధి హామీ కూలీల ద్వారా గుంతలను తీయించి నీటిని నిల్వ చేసేందుకు పనులు చేపట్టడం జరిగిందన్నారు. అన్ని విదాలలా ఉపాధి హామీ కూలీలకు నీటి సౌకర్యం తదితర వసతులు కల్పించడం జరిగిందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, హరి, శ్రీహరి, విశ్వనాథ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి బంధువులకు నగదు అందజేసిన పంజం

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతి పరిధిలోని అరుంధతివాడకు చెందిన అరిగెల పెంచలమ్మ గుండెపోటుతో ఉన్నఫళంగా మృతిచెందడంతో సమాచారం తెలుసుకున్న జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మలు కుటుంబ సభ్యులను పరామర్శించిన దహన సంస్కారాలకు 10 వేల రూపాయల నగదును అందజేశారు. ముఖ్యంగా సంఘ సేవా కార్యక్రమాలను చేయడంలో ఎంతో ఆత్మ సంతృప్తి ఉంటుందని ఆయన అన్నారు. నిరుపేదలకు అంకితభావంతో సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షులు పంజం వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ కొనిజేటి పెంచలమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పిఎస్, ఆశావర్కర్‌లు, వాలంటీర్ హరి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి నిబంధనలను పాటించకుండా రోడ్డువేసిన యజమాని

2 రోజుల్లో తొలగిస్తాం

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని పాతబజారు నందు మయూర హోటల్ ఎదురుగా ఉన్న ఒక ప్రైవేటు కాంప్లెక్సు ముందు భాగాన పంచాయతికి విరుద్ధంగా రోడ్డును వేసిన విషయాన్ని స్థానిక రైల్వేకోడూరు ఇఒ రామసుబ్బారెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్ నౌషద్‌అలీ, సంబంధిత రెవెన్యూ అధికారులకు తెలియజేసి రోడ్డును నోటీసు ద్వారా తీసివేయమని పంచాయతి అధికారులు తెలియజేయగా 2 రోజుల్లో రోడ్డును తీసివేస్తామని పంచాయతి అధికారుల నిబంధనలను పాటిస్తామని చెప్పినట్లు పంచాయతి అధికారులు తెలిపారు. ఎవరైనా పంచాయతి నిబంధనలు పాటించకుంటే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆశా కార్యకర్తల డిమాండ్

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఆశా కార్యకర్తలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎస్ రాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు తమ డిమాండ్ల సాధన కోసం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశాడే సందర్భంగా కార్యకర్తలు సమావేశమై సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంఎస్ రాయుడు మాట్లాడుతూ ఆశావర్కర్‌ల వద్ద ఎఎన్ఎం లాగిన్‌లో ఉండే ఆన్‌లైన్ యాప్‌ల పనులు చేయించకూడదని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సెలవులు మంజూరు చేయాలని కోరారు. వెయ్యి మంది జనాభాకు ఆశావర్కర్‌ను నియమించాలన్నారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆశాలు సచివాలయాలకు వెళ్లాలని ఇబ్బంది పెట్టడం మానుకోవాలన్నారు. ఆశా వర్కర్‌లకు ముఖ ఆధారిత అటెండెన్స్ మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి పట్టణ కార్యదర్శి సికిందర్, ఆశావర్కర్‌లు లలితకుమారి, రెడ్డమ్మ, వెంకటసుబ్బమ్మ, రసూల్‌బి, రాములమ్మ, రజని, పుల్లమ్మ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో డిఎంహెచ్ఒ, ఫుడ్‌కమిషన్ చైర్మన్‌లు తనిఖీ

నందలూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని మహాత్మాజ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలను మంగళవవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొండయ్య, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ భానుప్రకాష్‌రెడ్డిలు తనిఖీలు చేసి విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. గత రెండు రోజుల నుంచి పాఠశాలలో విషజ్వరాలు అని వార్త పత్రికలో వచ్చినటువంటి కథనాలకు స్పందించి వారు పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ఆవరణం, భోజనశాల, బాత్‌రూంలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకొంటే ఎటువంటి వ్యాధులు వచ్చే అవకాశం లేదని, విద్యార్థులు తప్పకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం తినే భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో ఉన్న ఎఎన్ఎంతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితిపై ఆరాతీసి వీలైనన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని వారికి సూచనలు ఇచ్చారు. ఫుడ్‌కార్పొరేషన్ ఛైర్మన్ భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్కూళ్ల నందు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని ఎటువంటి సంకోచం లేకుండా ఉపాధ్యాయులకు తెలియజేస్తే సరైన పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్‌చంద్రశేఖర్‌రెడ్డి, సిహెచ్ఒ వెంకటనారాయణ, ఎంపిహెచ్ఇఒ సరళ, ఎంపిహెచ్ఎస్ పెంచలయ్య, లక్ష్మయ్య, ఎఎన్ఎంలు, ఆశాలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ఆర్యవైశ్య సభసభ్యులు

మైదుకూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద ఆర్యవైశ్య కుటుంబీకులు వంకదార కృష్ణమూర్తి ని పరామర్శించి అతని కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయంను మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో యలవలి హరికిషన్, దొంతు వెంకట సుబ్బయ్య, పెండెకంటి సంజీవ్, ఎలిశెట్టి ప్రసాద్, సీకాకోళ్ల వెంకటేశ్వర్లు, డివి రత్నం, పల్లె వెంకటేశ్వర్లు, మలిపెద్దు హరి, పెరురు రాము, చిలంకురి మారుతి, సీకాకోళ్ల గోపాల్, అయ్యపుశెట్టి సురేంద్ర, పాలూరి చంద్ర పాల్గొన్నారు.